ఉపాధి పనులపై నిర్లక్ష్యం వీడాలి

- సామాజిక తనిఖీలో అదనపు డీఆర్‌డీవో రాజేశ్వరి మండిపాటు

సామాజిక తనిఖీలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు డీఆర్‌డీవో

కోడేరు, నవంబర్ 21 : ఉపా ధిహామీ ప థకం పనుల నిర్వహణలో టెక్నికల్ అసిస్టెం ట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తమ నిర్లక్ష్యాన్ని వీడా లని జిల్లా అదనపు డీఆర్‌డీవో రాజేశ్వరి మండిపడ్డారు. మండల పరిషత్ కార్యాల యం ఆవర ణలో గురువారం నిర్వహించిన ఉపాధిహామీ 15వవిడత సామా జిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి హాజరై మాట్లా డారు. ఉపాధిహామీ పనులు చేసినప్పుడు వాటికి సంబం ధించిన అన్ని రికార్డులు త ప్పులతడకగా ఉన్నాయన్నారు. చేసిన పను లకు రికార్డుల్లో చూపించిన వాటికి ఎం దుకు వ్యత్యాసం ఉందని, ఇక మీదట నుం చి నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే చర్యలు తీసుకుం టామన్నారు. మండలంలోని 22గ్రామ పంచాయతీల్లో 2023 ఏప్రిల్1వ తేదీ నుం చి 2024 మార్చి31వరకు ఉద్యానవ పను లు, ఫీడర్‌చానల్స్, చెరు వుల కుంటల పూ డిక తీత, హరిత హారం కింద మొక్కలు నా టడం, వంటి 280 పనులకు గాను రూ. 2.71 కోట్ల విలువగల పనులు జరిగాయ ని, ఇందులో రూ.2.56 కోట్లు కూలీలకు చె ల్లించగా రూ.5.70 లక్షలు మెటీరియల్‌కు ఖర్చు చేశారు. అయితే చేసిన పనులకు రికా ర్డులు సక్రమంగా లేక పోవడం వంటి కార ణాలతో రూ.27,315 రికవరీకి ఆదేశించ గా మరో రూ.11వేలు పెనాల్టీ వేయగా మొ త్తం రూ.38,315 రికవరీకి ఆదేశించినట్లు ఎంపీడీవో శ్రవ ణ్‌కుమార్ తెలిపారు. కార్య క్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రాజు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి నజీరోద్దీన్, క్వాలిటీ కంట్రోలర్ రామకృష్ణ, అంబుడ్స్ మెన్ జంగయ్య, స్టేట్‌టీం మేనేజర్ అజ య్ కుమార్, ఎస్ఆర్‌పీ మహేశ్‌కుమార్ బృ ందం, ఏపీవో నాగరాజు, ఈసీసరిత, టీ ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు

వినతి పత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నాగర్‌క ర్నూల్ రూరల్, నవంబర్ 21 : జిల్లాలో ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సు లపై చర్యలు తీసుకోవాలని డీటీవో బాలు కు ఏఐఎ స్‌ఫ్, ఏఐటీయూ సీల ఆధ్వర్యం లో వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యా ప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్ బస్సులను ఫిట్ నెస్ లేకుండా అర్హత లేని డ్రై వర్లతో స్కూల్ బస్సులను నడు పుతున్న ప్రైవేట్ యాజ మాన్యాలపై చర్యలు తీసు కోవాలని డీటీవో బాలుకు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఏఐఎ స్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మ ధుగౌ డ్‌లు మాట్లాడుతూ ఉన్న తాధికారులు స్కూల్ బస్సులను తరచుగా తనిఖీలు చే స్తూ ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాల ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నితిన్, నాయకులు ప్రసాద్, శివకేశవ్, రాజు పాల్గొన్నారు.

జానపద నృత్యంలో పెద్దపల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రశంసాపత్రాలతో విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

- రాష్ట్రస్థాయిలో రెండోస్థానం

నాగర్‌క ర్నూల్, నవంబర్ 21 : రాష్ట్రస్థా యిలో నిర్వహించిన జానపద నృత్యంలో తెలకపల్లి మండలం పెద్దపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థుల మంచి ప్రతిభ చాటారు. జానపద నృత్యంలో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. పర్యావరణ పరిరక్షణ అంశంపై ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ వారు, గోదావరి ఆడిటో రియం హైదరా బా ద్‌లో ని ర్వహించిన రాష్ట్రస్థాయి జానపద నృత్య పోటీ ల్లో మంచి ప్రదర్శన ఇ చ్చి జిల్లాకు గుర్తింపు తె చ్చారు. వీరికి గైడ్ టీచర్‌గా చాంద్‌బాషా వ్యవహ రించారు. ఇచ్చిన అంశానికి తగ్గట్టుగా త మ నృత్య ప్రతిభను కనబరిచిన విద్యార్థులు శ్రావణి, వసుంధర, స్వప్న, స్వాతి, గీతా మాధురి, లౌకికలను డీఈవో గోవిందరా జులు, విద్యాభిమానులు, కళాకారులు అభి నందించారు. కార్యక్రమంలో ఎస్‌సీఈఆ ర్‌టీ డైరెక్టర్ రమేశ్, ఏఎంవో ఎండీ షర్ఫొ ద్దీన్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

జలవిద్యుత్ కేంద్రంలో భద్రతపై అవగాహన

భద్రతపై శిక్షణా శిబిరంలో కార్మికులు, ఆర్టిజన్స్

దోమల పెంట, నవంబర్ 21 : ఈగల పెంట శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ భూగర్భ జలవి ద్యుత్ కేంద్రంలో సీఈ రామసు బ్బారెడ్డి ఆ దేశాల మేరకు 3 రోజుల పాటు జరిగే భద్ర తపై గురువారం అవగా హన శిక్షణా శిబిరం నిర్వహించారు. మెయిన్ పవర్‌హౌ స్‌లో ఫై ర్‌అం డ్‌సేఫ్టీ డీఈ శ్రీకుమా ర్‌గౌడ్ ఆధ్వర్యం లో ప్రారంభించారు. అ నం తరం వారు మాట్లాడు తూ.. విద్యుత్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికి శ్రద్ధతో, పరికరాలపై అవగాహ నతో భద్రతను పాటి స్తూ విధి నిర్వహణలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో డీఈ చంద్ర శేఖర్, ఫైర్‌అం డ్‌సేఫ్టీ ఏడీఈ రాము, ముర ళీమో హన్, ఎస్ఎఫ్‌వో మల్లికార్జున్, సందీప్, లవకుమార్, నాను, భీమ్లా, హను మంతు, విక్రమ్, పాల్గొన్నారు.

యాత్రికుల సౌకర్యాలకే ప్రాధాన్యత :ఈవో ఆజాద్

దేవస్థానం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఈవో ఆజాద్

శ్రీశైలం నవంబర్ 21 – యాత్రికుల సౌ కర్యాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ తగు ప్రణా ళికలు చేపట్టనున్నట్లు ఈవో చంద్ర శే ఖర్ ఆజాద్ అన్నారు.లక్షలాదిగా తరలి వ చ్చే యాత్రికులకు అవసరమగు వాహన పా ర్కిం గ్ను అవుటర్ రింగ్‌రోడ్డు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్ర తి అరగంటకు ఒక బస్సు ఉదయం 5 గం టల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా తిప్పేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

మల్లన్నసన్నిధిలో జగద్గురు పీఠాధిపతి

శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వా మిఅమ్మవార్లను శ్రీశైల జగద్గురు పీఠా ధి పతి శ్రీ చెన్న సిద్దరామ శివాచార్య మహ స్వామి దర్శించుకున్నా రు. గురువారం ఆల యానికి వచ్చిన ఆయన కు ఈవో ఆజాద్ వేద పండితులతో కలిసి బి ల్వమాలతో ఘనంగా స్వాగతం పలికారు.

అక్రమాలకు పాల్ప డితే చర్యలు

యాత్రికులకు సేవలందించేందుకు ఉండే దేవస్థానం అధికారులు సిబ్బంది వి ధులు నిర్వహించడంలో అలసత్వం చూ పిస్తూ అక్రమాలకు పాల్పడితే ఎంతవారి నై నా ఉపేక్షించేది లేదంటూ ఈవో చంద్ర శేఖ ర్ ఆజాద్ అన్నారు. గురువారం ఆలయ ప రిపాలనా విభాగాల తోపాటు పలు కీలక ప్రాంతాలను ఆకస్మికంగా పరి శీలి చి పలు సూచనలు చేశారు. అదే విధంగా భక్తులకు అందించే వైద్య సేవలను తెలుసుకుని దేవ స్థానం ఆసుపత్రిని తనిఖీ చేసి మందుల పంపిణీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈవో వెంట ఈఈ నర్సిం హమూర్తి, సూపరిం టెం డెంట్ శ్రీనివాస్, శ్రీశైలప్రభ సంపాద కులు అనిల్‌కుమార్ ఉన్నారు.

సైబర్‌నేరాల బారిన పడొద్దు

లింగాల, నవంబర్ 21 : విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై నాగరాజు అన్నారు. గురు వారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాల బారిన పడకుండా తీసు కోవా ల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలను ఎవ్వరికి చెప్పొద్దన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యా యులు పురు షోత్తం,సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులు ఉత్సాహవంతంగా ఉండాలి

క్రీడాపోటీలను ప్రారంభించిన కలెక్టర్ సంతోష్

దివ్యాంగుల క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 21 : దివ్యాంగులు నిరు త్సాహ పడకుండా ఉత్సాహవంతంగా తమ జీవితాన్ని కొనసా గించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పు రస్కరిం చుకొని గురువారం జిల్లా సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మై దానంలో దివ్యాంగుల క్రీడా పోటీలను కలెక్టర్ ప్రారం భించారు. డీడబ్ల్యువో రాజేశ్వరి సంబంధిత అధికారు లు దివ్యాంగులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ట్రైన్ సైకిల్ పరుగు, చెస్, క్యారమ్స్, షార్ట్‌పుట్ ఆటల పోటీలు నిర్వహించగా కలె క్టర్ దివ్యాంగులను ఉత్సాహ పరిచేందుకు షాట్‌పుట్ క్రీడాపో టీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. దివ్యాంగులు ఇతరులకు ఏ విధంగా తీసి పో కుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు. అం తర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఏడాది డి సెంబర్ మూడో తేదీన జరు పుకొం టారు. ఈ ఏడాది కూడా దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. క్రీడల్లో గెలు పొందిన క్రీడాకారులకు డిసెంబర్3న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమ తులు అంద జేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశా ఖా ధికారి రాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయుడు సుభా షి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

మున్సిపాలిటీ పరి ధిలోని ఎండబెట్ల గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొను గోలు కేంద్రాన్ని కలెక్టర్ బదావత్ సంతోష్ గురువారం సందర్శించి పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలను కేంద్రాల నిర్వా హకులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొను గోలు కేంద్రాల్లో ఏమైనా ఇ బ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదు పాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా చూడాలన్నారు. ధాన్యం సన్న రకమా దొడ్డురక మా అని గుర్తించే యంత్రంతో చేసే విధానాన్ని పరి శీలించారు. తేమశాతం పరి శీలిం చిన వెంటనే ధాన్యాన్ని కొను గోలు చేసి మిల్లులకు తర లించేలా ఏర్పాటు చే యాలని అధికారులను ఆదేశిం చారు. మిల్లర్ల వద్ద ఏ మైనా ఇబ్బందులు ఎదురవుతు న్నాయా రైతులను అ డిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా తరుగు, తాలు పే రిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడా లని, నిర్దేశిత మిల్లుకు వెంట వెంటనే ధాన్యం తరలిం పుకోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణా ళికా బద్ధంగా కృషి చేయాలని హి తవు పలికారు. రైతుల నుంచి ధాన్యం కొను గోలు చే సిన వెంటనే ఆన్‌లైన్‌లో ఎంట్రీలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీటీ రాఘవేందర్‌రెడ్డి, ప్యాక్స్ సీఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులపై నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

వెల్దండ, నవంబర్ 21 : విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టోర్‌రూం, కిచెన్, మరుగుదొడ్లు, గదులను ప రి శీలించారు. సరుకులు, కూరగాయలు, భోజనాన్ని పరి శీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. మెనూ ప్రకారం భోజనం పెడు తున్నారా.. లేదా అని ఆరా తీ శారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చాలని, విద్యార్థుల గ దుల్లో ఫ్యాన్లు, విద్యుత్‌లైట్లు ఏమైనా రిపేరు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 2వ అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ రికార్డులు పరిశీలించారుకార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తాసీల్దార్ కార్తీ క్‌కుమార్, ఎంపీడీవో స త్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేకా ధికారి ఖాజీ ఆలీ, వా ర్డెన్ రామకృష్ణ, సూపర్‌వైజర్ శ్రీమతమ్మ, టీచర్ మాసమ్మ తదితరులు ఉన్నారు.

చిత్రలేఖన పోటీలు

తాడూరు, నవంబర్ 21 : మండలంలోని సిర్సవా డ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికో న్నత పాఠశాల విద్యార్థులకు లక్ష్మీబాయి, ఇందిరాగాం ధీ జయంతుల సదర్భంగా ఆంగ్లపద జాల, చిత్ర లేఖన పోటీలను గురువారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ రాష్ట్ర అధ్య క్షుడు శ్రీనివాసులు, క్లబ్ రాష్ట్ర ప్రతినిధి పర మేశ్వర్‌ప్ర సాద్‌లు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఉపా ధ్యా యుడు శరత్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

వ్యాసరచన క్విజ్ పోటీలు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 21 : పట్టణంలోని షిరిడిసాయి సత్యసాయి ప్రశాంతి నిలయంలో సత్య సాయి జయంత్యుత్సవాల సందర్భంగా విద్యార్థులకు గురువారం వ్యాసరచన, క్విజ్ నిర్వహించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి రూరల్, నవంబర్ 21 : మండలంలోని మార్చాల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గోరటి సాయిలు కుటుంబ సభ్యులకు గురువారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆర్థికసాయం అందజే శారు. అనంతరం గ్రామపెద్దలు రూ. 6వేలు, ఉప్పల వెంకటేశ్ ద్వారా సమకూర్చిన రూ.3వేలు అందిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణానికి భూమిపూజ

వెల్దండ, నవంబర్ 21 : మండల కేంద్రంలో శివు నిగుట్టపైకి రహదారి నిర్మించేందుకు సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్ ముందు కొచ్చారు. దీంతో రూ.లక్ష సొంత ఖర్చులతో గురువారం మాజీసర్పంచ్ భూపతిరెడ్డితో కలిసి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, వెంకటేశ్, వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డి ఉన్నారు.

రేపు మెగా వైద్యశిబిరం

చారకొండ, నవంబర్ 21 : మండల కేంద్రంలో ఈనెల 23న శనివారం హైదరా బాద్ కేర్ దవాఖాన వైద్య నిపుణులతో నిర్వహిస్తున్న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు గురువారం పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ, షుగర్, టుడికో, ఈసీజీ, న్యూరో తదితర వ్యాధులకు సంబంధించిన వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

నేడు విద్యుత్ అంతరాయం

అచ్చం పేట టౌన్, నవంబర్ 21 : 132/33కేవీ మరమ్మతుల కారణంగా నియోజకవర్గంలో నేడు వి ద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుందని ఏ ఈ ఆంజ నేయులు గురువారం ఓ ప్రకటనలో తెలిపా రు. అచ్చం పేట, ఉప్పునుంతల, అమ్రాబాద్, పదర సబ్‌స్టేషన్‌లకు నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు విద్యుత్ సర ఫ రాలో అంతరాయం ఉంటుందన్నారు.

కులగణనలో మాదాసి కురుమలుగా నమోదు చేయొద్దు

కొల్లా పూర్ రూరల్, నవంబర్ 21 : కులగణనలో గొల్ల కురుమలను మాదాసి కురుములుగా నమోదు చేయొద్దని మాలల చైతన్య సమితి అధ్వర్యంలో గురు వారం ఆర్డీవో బన్సిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ రాందాస్, తాలుకా అధ్యకుడు ఎర్ర శీను, కేశవులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

చార కొండ, నవంబర్ 21 : మండలంలోని వివిధ గ్రామాలను చెందిన 37మంది, సీఎం సహాయనిధి 17మంది లబ్ధిదారులకు అచ్చంపేట పట్టణంలో గురు వారం ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌ డ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్ పేర్కొ న్నారు. కార్యక్రమంలో డీటీ విద్యాధరిరెడ్డి, ఆర్ఐ భర త్‌గౌడ్, మాజీఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ప్రశాంత్‌నాయక్ పాల్గొన్నారు.

ఆరబెట్టిన ధాన్యం తీసుకురావాలి

కల్వకుర్తి, నవంబర్ 21 : వడ్లు ఆరబెట్టిన, తాలు లేకుండా సేకరణ కేంద్రానికి వడ్లు తీసుకురావాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి రైతులకు సూచించారు. వ్యవసాయ మా ర్కెట్ యార్డులో పీఏ సీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న కొను గోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ భగవంతు, వ్యవసా యాధికారి సురేశ్‌తో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఈవో వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాలు పెంపొందుతాయి

కల్వకుర్తిలో ప్రశ్నా పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

కల్వకుర్తి రూరల్, నవంబర్ 21 : చెకుముకి టా లె ంట్ టెస్ట్‌ల వల్ల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాలు పెం పొందు తాయని ఎంఈవో శంకర్‌నాయక్ అన్నా రు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జేవీవీ జిల్లాధ్య క్షుడు చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో వి ద్యార్థులకు చెకు ముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమాన్ని ని ర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో శంకర్‌నాయక్ హాజరై ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. టాలెం ట్ టెస్ట్‌లో విజేతలుగా తోటపల్లి జెడ్పీఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బ్రిలియంట్ గ్రామర్ స్కూ ల్, మైనా రిటీగురుకుల పాఠశాల విద్యార్థులు నిలిచి ఈ నెల 28న జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజర వుతార ని నిర్వాహకులు తెలిపారు.. అనంతరం విజేతలకు ఉ న్నత పాఠశాల హెచ్ఎం ప్రసూన మెరిట్ సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో జేవీవీ నిర్వాహకులు నెహ్రూప్రసాద్, నయా మొద్దీన్ ఉన్నారు.

మండలస్థాయి చెకుముకి టెస్ట్

తిమ్మాజిపేట, నవంబర్ 21 : మండల కేంద్రం జె డ్పీహె చ్ఎస్‌లో జనవిజ్ఞాన వేదిక, సమగ్ర శిక్షాఅభి యాన్ ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి టాలెం ట్‌టెస్ట్ నిర్వహించారు. అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో సత్యనారా య ణశెట్టి మాట్లాడారు. తిమ్మాజిపేట, గొరిట, శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబర్చి జిల్లా స్థా యికి ఎంపిక య్యారు. కార్యక్రమంలో వేదిక మండల కన్వీనర్ కిరణ్, శాంసన్, అనిత, అమరసింహారెడ్డి, గీతాంజలి పాల్గొన్నారు.

విజ్ఞానంపై అవగాహన కల్పించాలి

కొల్లాపూర్, నవంబర్ 21 : పాఠశాలద శ నుంచి విద్యార్థులకు సైన్స్‌పై విజ్ఞానం అవగాహన పెంపొందిచాలని జనవిజ్ఞాన వేదిక డివిజన్ ప్రధాన కార్యదర్శి రమణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మున్సి పల్ చైర్‌పర్సన్ మేకల రమ్య, జేవీవీ డివి జన్ అధ్యక్షుడు మహ్మద్‌లు హాజరయ్యారు.

చెకుముకి మండలస్థాయి సైన్స్ పరీక్ష

వంగూరు, నవంబర్ 21 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకు ము కి సైన్స్ పరీక్ష నిర్వహించారు. అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్ చార్జి ఎంఈవో మురళీమో హనాచారి, జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ జంగయ్య, ఉపాధ్యా యులు చెన్న కేశవులు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

మండలస్థాయి చెకుముకి

ఊర్కొండ, నవంబర్ 21 : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మండలస్థాయి సైన్స్ చెకు ముకి టాలెంట్ టెస్టును నిర్వహించారు. మండలంలోని హెచ్ఎం ఆనం దబాబు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. కార్య క్రమంలో జనవి జ్ఞాన వేదిక మండల ఇన్‌చార్జి నరేశ్, మహేశ్, ఉపాధ్యా యులు,పాండయ్య,రాములు తది తరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : సైన్స్‌టాలెంట్ టెస్టులో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

నాగర్‌కర్నూల్‌లో చేపపిల్లల పంపిణీలో పాల్గొన్న మత్స్య కారులు

అచ్చంపేట రూరల్, నవంబర్ 21 : రాష్ట్రంలో మత్స్య సంపదను ప్రభుత్వం బలో పేతం చేయాడా నికి కృషి చేయాలని ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్య క్షుడు నర్సింహ అన్నారు. గురువారం పట్టణం లోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటయ్య ప్రధానకార్యదర్శి బాలరాజు, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ వెంకటయ్య, పిట్టలనరేశ్, కోశా ధికారి పాపయ్య, నేతలు పాల్గొన్నారు.

ఘనంగా మత్స్య కార దినోత్సవం

కోడేరు, నవంబర్ 21 : మండలకేంద్రంలో మ త్స్యకార్మికసంఘం ఆధ్వర్యంలో మత్స్యకార దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కూడలిలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు.

లింగాలలో..

లింగాల, నవంబర్ 21 : మండల కేంద్రంలోని కొ త్తబస్టాండ్ ఆవరణలో పండగల సాయన్న విగ్రహం వద్ద గురువారం మండల మత్స్యకారుల సంఘం ఆ ధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘ నంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో సంఘం మం డలాధ్యక్షుడు సత్యం, తాలుక ఉపాధ్యక్షుడు లింగస్వా మి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 21 : పట్ట ణంలో మ త్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గు రువారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన స మా వేశానికి ముఖ్యఅతి థిగా సంఘం రాష్ట్రనాయ కుడు నీలంమధు, శ్రీనివాసులు హాజ ర య్యారు. సంఘం జిల్లా అధ్యకుడు ఆంజ నేయులు అధ్య క్షతన సభ నిర్వ హించామన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, నవంబరు 21 : మండల కేంద్రంతో పాటు మండలం లోని పలు గ్రామాల్లో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని మత్స్యకారులు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గంట్రా వు పల్లిలో ఆ సంఘం అధ్య క్షుడు బాబు మత్స్యకారుల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్య క్షుడు పరు శురాముడు తదితరులు పాల్గొన్నారు. అం తకు ముందు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహిచారు.

చేపపిల్లల పంపిణీ

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 21 : పట్టణంలో జిల్లా మత్స్యశాఖ అధికారిని డాక్టర్ రజినీ చేతుల మీ దుగా చేపపిల్లల పంపిణీ చేశారు. మండలంలోని 18గ్రామాల మత్స్యపారిశ్రా మిక సహకార సంఘాలకు వందశాతం రాయితీపై 4ల క్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అచ్చన్న పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు సంఘటితంగా ఉండాలి

చారకొండ, నవంబర్ 21 : ముదిరా జ్‌లు సంఘ టితంగా ఉండాలని, హక్కుల కోసం పోరాటం చేయా లని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు వెంక టయ్య అన్నారు. గురువారం మండలంలోని చంద్రా యన్‌పల్లిలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, పర్వ తాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో పాల్గొన్న ముదిరాజ్ కులస్థులు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబరు 21 : భగవాన్ సత్య సాయిబాబా 99వ జయంతి సందర్భంగా నవంబర్ 22 శుక్రవారం ఉదయం 10 గంట లకు సత్యసాయి మందిరంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వ హించనున్నారు. కార్యక్రమంలో సీమంతం చేసేవారు వారు చీరపెట్టి పూలు, పండ్లు, స్వీట్లు, గాజులు ఇతర సామగ్రి తీసు కొచ్చేందుకు రూ.800 చెల్లించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8096880875సెల్‌లో మిడి దొడ్డి సువర్ణ సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 21 : జిల్లా కేంద్రంలో ఈశ్వర్‌కాల నీలో శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రతినెలా నిర్వహించే స్మార్ట్‌లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా నవంబర్ నెలకుగాను సేఫ్‌ఇండియా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా ట్రాఫిక్ ఎస్సై కల్యా ణ్‌మా దవ్ పాల్గొని రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాజీవ్ ప్రియ దర్శన్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ భవనం పనులు పూర్తిచేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 21 : జిల్లాగ్రంథాలయ భవనం పను లను వెంటనే పూర్తి చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం, డీవై ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. గ్రంథాలయం పనులు ఏండ్ల తర బడి కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్య క్షుడు శివరాం, నవీన్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

ప్రారంభమైన పశుగణన

తిమ్మాజిపేట, నవంబర్ 21 : మండలంలో పశుగ ణన ప్రారం భమైంది. గురువారం మండలకేంద్రంతో పాటు, మరికల్, ఆవంచ గ్రామాల్లో మూడు బృందాలు గణనను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఈ నెల 28వరకు పశుగ ణన చేపట్టనున్నట్లు పశువైద్యాధికారులు ఉదయ్‌కుమార్ రెడ్డి, శ్రావ ణి, పశువైద్య సిబ్బంది తదితరులు తెలిపారు.

అటవీశాఖ సిబ్బందికి బీమా అందజేత

కొల్లాపూర్, నవంబర్ 21 : దట్టమైన అభయారణ్యంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రాష్ట్ర అవతి కవాచ్‌పాలసీ వనసంరక్షణ్ సేవా సమితి ఆధ్వర్యంలో బీమా పాలసీ బాండ్లను గురువారం ఫారెస్టు రేంజర్ చంద్ర శేఖర్ అందజేశారు. అనంతరం ఎకోపార్క్‌లో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్లాస్టిక్ కవర్లను తీసి వేసి పార్కును శుభ్రం చేశారు. కార్యక్రమంలో అట వీశాఖ సిబ్బంది ముజీబ్‌ఘోరీ, శివకుమార్, నీలేశ్ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుకు దరఖాస్తులు చేసుకోవాలి

పెంట్లవెల్లి, నవంబర్ 21 : డివిజన్ పరిధిలోని పెంట్ల వెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, కొల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆయిల్‌పామ్ సాగు కోసం దరఖాస్తులు చేసుకోవాలని డివిజన్ ఉద్యానవన శాఖా ధికారి లక్ష్మణ్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఆర్ ఓఆర్, ఫొటోలతో పాటు పైన కనబర్చిన ధృవపత్రాలను మూడుజతల జిరాక్స్‌లను తమ కార్యాల యంలో అంద జేయాలన్నారు.

సీవీ రామన్ సేవలు మరువలేనివి

బిజినేపల్లి, నవంబర్ 21 : మండలంలోని గంగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 1954లో భారతరత్న పురస్కారంతో సత్కరించిందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీధర్, అశో క్‌కుమార్, రాజప్ప, రాజా రాంప్రకాశ్, ఊర్మిళ విద్యార్థులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కల్వకుర్తి రూరల్, నవంబర్ 21 : పట్టణంలోని పంజుగుల రోడ్డు సమీ పంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్‌చైర్మన్ షాహెద్, మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్‌లతో పాటు పలు వురు హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీని వాసులు, భోజిరెడ్డి ఉన్నారు.

కాంప్లెక్స్ ఎరువులను వాడాలి

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 21 : డీఏపీ ఎరు వులను తగ్గించి కాంప్లెక్స్ ఎరు వుల వాడకంపై ప్రోత్సహించాలని వ్యవసాయశాఖ సహాయ సంచాల కుడు జగ్గునాయక్ అన్నారు. గురువారం వ్యవసాయశాఖ కార్యాలయంలో ఫర్టి లైజర్ డీలర్ల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసా యా ధికారులు చిన్నఉ స్సేన్ యశ్వవ్, శిరీషా, వికాస్, నాగ జ్యోతి పాల్గొన్నారు.

శావణ్‌కుమార్ డాక్టరేట్

లింగాల, నవంబర్ 21 : మండలంలోని అవుసలికుంటకు చెందిన శ్రావణ్‌కుమార్‌కు గురువారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టరేట్ అవార్డుతో పాటు సర్టిఫికేట్, గోల్డ్‌మెడల్, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

మంచినీటి మోటర్ కేబుల్ వైర్ చోరీ

వంగూరు, నవంబర్ 21 : మండలంలోని తిప్పారెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథ మికోన్నత పాఠశాలలో వున్న బోరు బావిలో మంచినీటి మోటర్, కేబుల్ వైర్‌ను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయి నట్లు హెచ్ఎం బాబురావ్ గురువారం తెలిపారు. చోరీపై పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేసినట్లు హెచ్ఎం తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిమ్మాజిపేట, నవంబర్ 21 : ఇందిరానగర్ తండా గురువారం పోలీ సులు ఇసుక టిప్పర్‌ను పట్టుకున్నారు. ఎస్సై నరేందర్ రెడ్డి తెలి పిన మేరకు పోలీస్ కాని స్టేబుళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుకలోడ్‌తో టిప్పర్ అడ్డు రావచ్చింది. అనుమతిపత్రాలు లేక పోవడంతో పోలీస్‌స్టే షన్‌కు తరలిం చారు. రాజాపూర్ నుంచి పోతి రెడ్డిపల్లికి ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు. కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఇదిలా వుం డగా గుమ్మకొండలో బర్రెలదొంగతనం యత్నానికి ప్రయత్నించిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ముగ్గురి రిమాండ్

లింగాల, నవంబర్ 21 : పొలాల నుంచి స్ప్రింకర్లు దొంగలించిన ముగ్గురు వ్యక్తులకు గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని వల్లభాపూర్‌కు చెందిన గాలి వెంకటయ్య తన పొలంలో వేరుశెనగ పంటకు స్ప్రింకర్లు ఏర్పాటు చేశారు. తెలకపల్లి మండలంలోని గోలగుండకు చెందిన కడెంఎల్లస్వామి, లింగాల మండలం మాడాపూర్‌కు చెందిన మిద్దెల వెంకటయ్య, చింతమల్లేశ్‌లపై కేసునమోదు చేసి అదుపులో తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. అచ్చంపేట మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో ఏపీఎం మృతి

అమ్రాబాద్, నవంబర్ 21 : మండల ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న గౌరారం రాంరెడ్డి(47) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. గత వారం రోజులుగా ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇబ్రహీంపట్నం యాచారంకు చెందిన రాంరెడ్డి ప్రస్తుతం మండలంలోని ఐకేపీలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో అధికారులు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మెరుగైన విద్యను అందించాలి

అచ్చం పేట రూరల్, నవంబర్ 21 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యా ర్థులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికా హారాన్ని అందించాలని ఎంఈవో జీవన్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఐనోల్ ఉన్నత పాఠ శాలతో పాటు బొమ్మనపల్లి , శివారుతండా, కొర్రాతండా, చేదురుబావి తండా ప్రాథమిక పాఠశాలలను తనిఖీచేసి విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.